కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

శ్రీ దుర్గా స్తోత్రమ్ (అర్జున కృత) - భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

॥ శ్రీ అర్జున కృత ॥

శ్రీ దుర్గా స్తోత్రమ్ - భావార్థముతో.

అస్య శ్రీ దుర్గా స్తోత్ర మహా మంత్రస్య - బదరీ నారాయణ ఋషిః - అనుష్టుప్ఛందః - శ్రీ దుర్గాఖ్యా యోగ దేవీ దేవతా - మమ సర్వాభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

ఓం హ్రీం దుం దుర్గాయై నమః

01. నమస్తే సిద్ధ సేనాని ఆర్యే మందరవాసిని।
కుమారీ కాళీ కాపాలి కపిలే కృష్ణపింగళే॥

సిద్ధులకు సేనానిగా ఉండి, పూజింపదగినదై, మందర అరణ్యములలో నివసించునది, మహా కాళిగా, కపాలములను ధరించి గోధుమరంగు, నలుపు వర్ణముతో ప్రకాశించునది అయిన దుర్గా మాతకు నమస్కరిస్తున్నాను.

02. భద్రకాళీ నమస్తుభ్యం మహాకాళీ నమోస్తుతే।
చండీ చండే నమస్తుభ్యం తారిణీ వరవర్ణినీ॥

చండుని వధించి, ఈ సంసార సాగరమును దాటించగలది, దయ కలది, అయిన మహా కాళికి నమస్కరించుచున్నాను..

03. కాత్యాయనీ మహాభాగే కరాళీ విజయే జయే।
శిఖిపింఛధ్వజధరే నానాభరణభూషితే॥

కాత్యాయన మహర్షి పుత్రికగా, తన కరాళ స్వరూపముతో విజయమును సాధించినది, నెమలి ఈకలను తన ధ్వజముపై ధరించినది, అనేకములైన ఆభరణములను ధరించిన దుర్గా మాతను స్మరిస్తున్నాను.

04. అట్టశూలప్రహరణే ఖడ్గఖేటకధారిణీ।
గోపేంద్రస్యానుజే జ్యేష్ఠే నందగోపకులోద్భవే॥

భయంకరమైన శూలమును, కత్తిని, డాలును ధరించినది, మహామాయగా కృష్ణునికి సోదరియైనది, నందగోకులమున జన్మించినది అయిన దుర్గా మాతకు నమస్కరించుచున్నాను.

05. మహిషాసృక్ప్రియే నిత్యం కౌశికీ పీతవాసినీ।
అట్టహాసే కోకముఖే నమస్తేస్తు రణప్రియే॥

మహిష రక్త పానాసక్తవై, కౌశికీ రూపమున ఉద్భవించి, పీతవస్త్ర ధారిణిగా, యుద్ధమున నక్కల రూపములో అసురులను సంహరించిన దుర్గా మాతకు నమస్కరిస్తున్నాను.

06. ఉమే శాకంబరీ శ్వేతే కృష్ణే కైటభనాశిని।
హిరణ్యాక్షీ విరూపాక్షీ సుధూమ్రాక్షీ నమోస్తుతే॥

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

ఉమా, శాకంబరీ రూపములలో శ్వేత కృష్ణ వర్ణములు కలిగి, కైటభుని మర్దించి, స్వర్ణవర్ణముతో వర్ణించనలవికాని నేత్రములు కలది అయిన దుర్గా మాతకు నమస్కరించుచున్నాను.

07. వేదశ్రుతి మహాపుణ్యే బ్రహ్మణ్యే జాతవేదసీ।
జంబూ కటక చైత్యేషు నిత్యం సన్నిహితాలయే॥

శృతి, వేదముల స్వరూపమై బ్రహ్మకు ఆధార స్వరూపిణివై జంబూ వృక్ష స్వరూపములో ఆలయములలో వసించు దుర్గా మాతకు నమస్కరిస్తున్నాను.

08. త్వం బ్రహ్మ విద్యా విద్యానాం మహా నిద్రా చ దేహినామ్।
స్కంద మాతర్భగవతి దుర్గే కాంతార వాసిని॥

జ్ఞానములలో బ్రహ్మ విద్యవు నీవు. జీవులలో మహా నిద్రవు నీవు. స్కందునకి తల్లివి నీవు. ఎవరూ దరిచేరలేని పర్వతములలో వసించు దానవైన దుర్గా మాతకు నమస్కరిస్తున్నాను.

09. స్వాహాకార స్వధా చైవ కలా కాష్ఠా సరస్వతీ।
సావిత్రీ వేదమాతా చ తథా వేదాంత ఉచ్యతే॥

దేవతలకు ఆహారమైన స్వాహా రూపవు, పితృదేవతలకు ఆహారమైన స్వధా రూపవు, కాలస్వరూపవు, సరస్వతీ స్వరూపవు, సావిత్రీ స్వరూపవు, వేదమాతవు. వేదముల అంతరాత్మవు ఆయిన దుర్గా మాతకు నమస్కరించు చున్నాను.

Kiron Type Institute

10. కాంతార భయ దుర్గేషు భక్తానాం చాలయేషు చ।
నిత్యం వససి పాతాళే యుద్ధే జయసి దానవాన్॥

పర్వత సమానమైన కష్టములనుండి భక్తులను రక్షించి, పాతాళములో నివసించే రాక్షసులను నిర్జించే దుర్గా మాతకు నమస్కరిస్తున్నాను.

11. త్వం జంభనీ మోహినీ చ మాయా హ్రీః శ్రీస్తథైవ చ।
సంధ్యా ప్రభావతీ చైవ సావిత్రీ జననీ తథా॥

నశింపచేయుదానవు, మాయా స్వరూపిణివి, హ్రీ శ్రీ శబ్దరూపవు, సంధ్యా రూపవు, ఉరుమును ధరించినదానవు, సావిత్రీ మాతా స్వరూపమైన దుర్గా మాతకు నమస్కరిస్తున్నాను.

12. తుష్టిః పుష్టి ర్ధృతిర్దీప్తి శ్చంద్రాదిత్య వివర్ధినీ।
భూతిర్భూతి మతాం సంఖ్యే వీక్ష్యసే సిద్ధచారణైః॥

తృప్తి పుష్టి స్వరూపము, మెరుపువంటి వేగ స్వరూపిణివి, సూర్య చంద్రుల శక్తిని పెంపొందించుదానవు, సిద్ధ చారణులచే స్తుతించబడే దుర్గా మాతకు నమస్కరిస్తున్నాను..

13. స్తుతాసి త్వం మహాదేవి విశుద్ధే నాంతరాత్మనా।
జయో భవతు మే నిత్యం త్వత్ప్రసాదాద్రణాజిరే॥

ఓ దుర్గా మాతా నేను నిన్ను పవిత్రమైన , నిష్కళంకమైన హృదయముతో ప్రార్థించుచున్నాను. నాకు సర్వే సర్వత్రా విజయమును ప్రసాదించుము.

// ఇతి శ్రీ అర్జునకృత శ్రీ దుర్గా స్తోత్రమ్ సంపూర్ణమ్ //

– – – = – – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)